# తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

05 అక్టోబర్ 2025

సంపుటి : 2

సంచిక : 343

పేజీలు : 8

వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

# హరీష్ రావు హెచ్చరిక

ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి

పార్టీ నేతలతో కసలి కొత్తపేట టిమ్స్ నిర్మాణాల పరిశీలన

కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే ఆలోచనలో సీఎం

హైదరాబాద్,(**తరంగాలు**)

బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తనడకన చేస్తోందని విమర్శించారు. కొత్తపేటలో టిమ్స్ భవనాలను పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానంద, కాలేరు వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడతూ.. తమ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఇప్పటికే టిమ్స్ పూర్తయ్యేదని చెప్పారు. రాజకీయాలను పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారులో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు పెట్టారని విమర్శించారు. కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే ఆలోచనలో సీఎం ఉన్నారని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోపు టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి చేయాలని.. లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరానికి నలు దిక్కులా

మిగతా 2లో



# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' సాకారం

కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ

బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్

న్యూఢిల్లీ,(**తరంగాలు**)

: ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు

మిగతా 2లో



# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

- రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు
- భూసేకరణలో నాటి బిఆర్ఎస్ నిర్లక్ష్యంలో ఆలస్యం
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



2లో

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

- వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే
- ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది
- అభివృద్దిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం
- వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం
- జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



- మిగతా 2లో పేజిలో

రాయ్‌పూర్,(**తరంగాలు**)నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని,

మిగతా 2లో

# గాజాలో శాంతి ప్రక్రియకు ముందడుగు

- ట్రంప్ ఆదేశంతో యుద్ధం విరమణకు హమాస్ అంగీకారం
- శాంతి చర్చలను స్వాగతించిన ప్రధాని మోడీ

వివరాలు 2లో



# చెల్లని బిసి జివోతో కాంగ్రెస్ ఎన్నికల ప్రకటన

- ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు
- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపణ





2లో



# ఆటో డ్రైవర్లు ఆపద్బాంధవులు

- ఏ పనికైనా ఆటోలో వెళ్లాల్సిందే
- ఆటో వెనక కొటేషన్లు అద్భుతమన్న లోకేశ్

విజయవాడ,(**తరంగాలు**)

ఆటో డ్రైవర్‌ల మౌత్ పబ్లిసిటీకి వైనాట్ 175 అని అన్న వారిని 11కి దించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. విజయవాడలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. డ్రైవర్‌గా నందమూరి తారక రామారావు, బాలయ్య, పవన్ కళ్యాణ్‌లు కూడా నటించారని గుర్తుచేశారు. 'ఆటో వెనుక ఉన్న కొటేషన్లు నేను ఎప్పుడు చదువుతాను.

- మిగతా 2లో పేజిలో

తరంగాలు
Tharangalu Daily News Paper
ఆదివారం 05-10-2025

# సంక్షేమ పథకాలపై ఎక్కడైనా చర్చకు సిద్ధం



కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. బనగానపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దక్షిణా కొరియా పర్యటనకు వెళ్లానని తెలిపారు. దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించామన్నారు. పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగష్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో అధ్వాన్న, గుంతల రోడ్లతో ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతిని వాటి రిపేర్ల వ్యయం తడిసిమోపెడు అయ్యేదని విమర్శించారు. రాష్ట్రంలో రూ. 4,500 కోట్లతో రహదారుల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నా యని తెలిపారు. బనగానపల్లెలో వీధివీధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తున్నామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# అమెరికాలో దుండగుడి కాల్పులు

(మొదటి పేజి (తరువాయి)

విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మృతితో ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్÷–లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు.బీఎన్‌రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఉన్నత స్థానంలో ఉంటాడనుకున్న కుమారుడు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూసి గుండె తరుక్కు పోతోందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రశేఖర్ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

## చెల్లని బిసి జివోతో కాంగ్రెస్ ఎన్నికల ప్రకటన

జనగామ,అక్టోబర్4 చట్టపరంగా చెల్లని జీఓ తెచ్చి స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలని చూస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని హరిపిరాల, వెలికట్టే గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశాలకు ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేసి, ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి నిజంగా ధైర్యం ఉంటే ఎన్నికల పక్రియను వేగవంతం చేయాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి తన శిష్యుడేనని, కానీ బ్రోకర్ రాజకీయాలు ఆడుతున్నట్లు దుయ్యబట్టారు. మూడుసార్లు గెలవకపోయినా బ్రోకర్ పనులు చేస్తూ ముఖ్యమంత్రి అయ్యాడన్నారు.రెండు సంవత్సరాల క్రితం జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలను తరచూ వాయిదా వేస్తూ గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసినట్లు తెలిపారు.

# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

నల్లగొండ,అక్టోబర్4 రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ పక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017–18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు
అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు. 4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.

# ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి హరీష్ రావు హెచ్చరిక

(మొదటి పేజి (తరువాయి)

నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మాణం మొదలుపెట్టిన కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎందుకు రెండు సంవత్సరాల నుండి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కాలేదు. ఆనాడు మేము భూసేకరణ చేసి, టెండర్లు పిలిచి, డిజైన్లు పూర్తి చేసి, 6 అంతస్తుల భవన నిర్మాణం పూర్తి చేసాము.. కానీ ఈ ప్రభుత్వం రెండేళ్లలో 5 ఎ÷–లోర్లు మాత్రమే వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆసుపత్రి గత ఏడాదే ప్రారంభమయ్యి ప్రజలకు సేవలు అందించేది. ఎక్కడ కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందో అని కావాలనే ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని స్లో చేస్తున్నారు. ముందు చూపు లేని మంద బుద్ధి కలిగిన నాయకులు కాంగ్రెస్ నాయకులు అని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, 500 పడకల ఆసుపత్రిని కట్టడానికి జీవో ఇచ్చాం. 27-09-2023 నాడు నేను, సబితక్క కలిసి వెళ్ళి ఆ మెడికల్ కాలేజీకి, 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కూడా చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీని, 500 పడకల ఆసుపత్రిని రద్దు చేసి ఎల్బీ నగర్ టిమ్స్‌లో విలీనం చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవరంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్‌లో కలిపారు. మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు. నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయి. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి..



పేదలకు వైద్యం అందే లాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

(మొదటి పేజి (తరువాయి)

పైగా విలువైన యువత– కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు.
అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను



రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బ్జడెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు.

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు



(మొదటి పేజి (తరువాయి)

కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు.
గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు.
మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా.అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు.

# గాజాలో శాంతి ప్రక్రియకు ముందడుగు

న్యూఢిల్లీ,అక్టోబర్4: ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ఫార్ములాను హమాస్ అంగీకరించింది. ఈ తాజా పరిణామాలను భారత్ స్వాగతించింది. గాజాలో శాంతి ప్రయత్నాలకు ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ అభినందించారు.
గాజాలో శాంతి ప్రయత్నాల్లో నిర్ణయాత్మక పురోగతి సాధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు మోదీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. బందీల విడుదలకు అంగీకారం కుదరడం శాంతిస్థాపన కు కీలక ముందడుగు అన్నారు. శాశ్వత, న్యాయమైన శాంతి పునరుద్ధరణ ప్రయత్నాలకు భారత్ ఎప్పుడూ గట్టిగా మద్దతు ఇస్తుందన్నారు. గాజా యుద్ధం ఆపేందుకు ట్రంప్ చేసి ప్రతిపాదనలు తొలుత ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ క్రమంలోనే హమాస్ తన అంగీకారం తెలపకపోవడంపై ట్రంప్ సీరియస్ అయ్యారు. అదివారం ఆరు గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) ఒప్పందం కుదుర్చుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హమాస్‌ను హెచ్చరించారు.

## ఆర్టీసికి దసరా బొనాంజా

హైదరాబాద్,అక్టోబర్4 : బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా టీజీఎస్ఆర్టీసీకి రూ.110 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ సారి 7,754 ప్రత్యేక బస్సులు నడపాలని తొలుత నిర్ణయించినప్పటికీ.. ఆశించిన మేర ప్రయాణికులు లేకపోవడంతో 5,300 వరకు మాత్రమే తిప్పినట్లు అధికారులు వెల్లడించారు. ప్రత్యేక బస్సుల్లో ఈసారి 50 శాతం వరకు అదనపు ఛార్జీలను వసూలు చేశారు. గత ఏడాది ఇదే సీజన్‌లో 6300 ప్రత్యేక బస్సులు నడపగా.. రూ.114 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోల్చితే.. ఈసారి సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉందని, అధికారులు అంచనా వేస్తున్నారు.

తరంగాలు
ఆదివారం 05-10-2025


# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆరూరి



హైదరాబాద్,అక్టోబర్ 04,తరంగాలు : బిజెపి శ్రేణులతో కలిసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు,మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శనివారం పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగడ్డ ప్రాంతంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మాతృవియోగం

### కాంతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి సీతక్క



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 04,తరంగాలు: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ శనివారం తుది శ్వాస విడిచారు.ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించి ఎమ్మెల్యే ను పరామ ర్శించారు.నేడు (ఆదివారం) మధ్యాహ్నం పద్మాక్షమ్మ గుట్ట పక్కన గల శివముక్తి దామ్ స్మశాన వాటికలో అంత్యక్రియ నిర్వహి ంచనున్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శ



రాయపర్తి, అక్టోబర్ 04,తరంగాలు : రాయపర్తి మండలంలోని పలు గ్రామాలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు.సన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు విక్రమ్ రెడ్డి తండ్రి, గ్రామ మాజీ సర్పంచ్ బీస్మా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గ్రామానికి చేరుకుని వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అదేవిధంగా మండలంలోని పాణ్యం నాయక్ తండా గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్ నాయక్ కుమారుడు గణేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, పార్టీ తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పార్టీలకు,దొరల రాజకీయాలకు ఇది ముగింపు సమయం

## బిజెపి రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు



హైదరాబాద్, అక్టోబర్ 04,తరంగాలు : కుటుంబ పార్టీలకు,దొరల రాజకీయాలకు ఇది ముగింపు సమయం అని బిజెపి రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి విజయానికి అనుకూలంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగట్టు డివిజన్ ప్రాంతంలో నిర్వహించినటువంటి ప్రచారంలో బిజెపి రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రగడ్డ ప్రాంతంలో పర్యటించి ఇంటింటి ప్రజలను కలుసుకున్నారు. ప్రతి ఓటర్లతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే దీపక్ రెడ్డి మరియు స్థానిక నాయకులతో కలిసి ఎర్రబెల్లి ప్రదీప్ రావు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ కుటుంబ పార్టీలకు, దొరల రాజకీయాలకు ఇది ముగింపు సమయం. సామాన్య ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ ఒక్కటే



భారతీయ జనతా పార్టీ. కాంగ్రెస్, బిఆర్ఎస్ వంటి పార్టీలు కొద్దిమంది కుటుంబాలకు చెందినవైనా, బిజెపి మాత్రం 140 కోట్ల భారతీయుల పార్టీ, కాబట్టి





ప్రతి ఓటరును అభ్యర్థిస్తున్నాను మన దేశ అభివృద్ధికి, మన కుటుంబ భవిష్యత్తుకి బిజెపి అభ్యర్థికి ఓటు వేయండి అని పిలుపునిచ్చారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి, 4 అక్టోబర్, తరంగాలు: జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి అంకిత్ కుమార్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, శాంతిభద్రతలు (లా అండ్ ఆర్డర్), సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్‌పోస్టుల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు, రూట్ మ్యాప్ల తయారీ, రాజకీయ పార్టీల ప్రచారానికి అనుమతుల మంజూరు వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతలలో స్థానిక సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని, మొదటి విడతలో 5 మండలాలు, రెండవ విడతలో 6 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. ఎన్నికల శాంతియుత నిర్వహణకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి)ను కఠినంగా అమలు చేయాలని, జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక
సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి లైవ్ వెబ్ కాస్టింగ్, ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు





ఆదేశాలు జారీ చేశారు.అలాగే, ఆర్ ఓ లు ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు టాయిలెట్స్, ఫర్నిచర్, ర్యాంప్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రహరీ గోడలు లేని పోలింగ్ కేంద్రాలకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో రూట్ మ్యాప్ల రూపొందించాలని, రాజకీయ పార్టీల ప్రచారాలకు అవసరమైన అనుమతుల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, ఎన్నికల సిబ్బందితో పాటు అదనంగా సిబ్బందిని నియమించి, ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ కల్పించాలని అన్నారు.

ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ, బెదిరింపులు, అక్రమ ప్రచారాలు వంటి ఉల్లంఘనలపై నిరంతరం నిఘా పెట్టి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ ,





ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత పొరపాట్లు జరగకుండా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. రిసెప్షన్,
డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం యేదైనా సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఓటరుకూ భద్రతతో కూడిన వాతావరణంలో ఓటు వేసే అవకాశం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ రామి రెడ్డి, డిపిఓ కల్పన,
ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంపిడిఓ లు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 7 ను తక్షణమే అమలు చేయాలి

### పేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు నర్సింగ్ విద్యలో న్యాయం చేయండి

### తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం

హైదరాబాద్, అక్టోబర్ 04,తరంగాలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 7 (తేదీ: 19.07.2021) ను తక్షణమే పూర్తిగా అమలు చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టి ఎస్ ఎస్ ఏ) డిమాండ్ చేసింది.ఈ ఉత్తర్వు ప్రకారం, పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నర్సింగ్ మరియు పరామెడికల్ కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కోటాలో చేరినా, వారికి కన్వీనర్ కోటా ఫీజు రేట్లకే స్కాలర్‌షిప్ (పోస్ట్ మాట్రిక్ స్కాలర్షిప్) ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అయితే ఈ నిర్ణయం ఇప్పటికీ అమల్లోకి రాకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని టిఎస్ఎస్ఏ ఆవేదన వ్యక్తం చేసింది. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం మాట్లాడుతూజీవో నెంబర్ 7 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది పైగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నర్సింగ్ మరియు పరామెడికల్ విద్యలో లబ్ధి పొందాలి. కానీ ఇప్పటికీ ఆ ఉత్తర్వు అమలు కాలేదు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 7ను మళ్లీ అమలు చేసి, పేద విద్యార్థులకు న్యాయం చేయాలి," అని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 7 ను అమలు చేసి
"నర్సింగ్ విద్య అంటే కేవలం ఉద్యోగం కాదు,అది సేవ. పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈ రంగంలోకి రావడం వలన సమాజంలో ఆరోగ్య సేవల స్థాయి పెరుగుతుంది. ప్రభుత్వం ఈ విద్యార్థులకు సహాయం చేయడం ద్వారా ఆరోగ్య రంగానికి, సమాజానికి గొప్ప మేలు చేస్తుంది" అన్నారు.
తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థి సంఘాలను, సామాజిక సంస్థలను ఈ డిమాండ్‌కి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చింది.
ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవో నెంబర్ .7ని అమలు చేసి, పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు నర్సింగ్ విద్యలో న్యాయం చేయాలని విద్యార్థి సంఘం కోరింది.



## శ్రావణ్ కుమార్ కు విజయదశమి నంది పురస్కారం



తొర్రూరు అక్టోబర్ 4 తరంగాలు
తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతిక బతుకమ్మ పండుగ మరియు విజయదశమి సంబరాల సందర్భంగా భువన సుస్వర మ్యూజిక్ అకాడమీ హన్మకొండ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ హన్మకొండ వేదికగా విజయదశమి 2025 నంది పురస్కారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తొర్రూరు నివాసి ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్ పారిపల్లి శ్రావణ్ కుమార్ కు విజయదశమి నంది పురస్కారం 2025 అందచేశారు.కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఈవెంట్స్ ని తనదైన శైలిలో విజయవంతం చేసి మిమిక్రీ కళాకారుడిగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి కొత్త కళాకారులకు తన ఈవెంట్ ఆర్గనైజషన్ లో అవకాశం కల్పిస్తున్న ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్ కళారత్న శ్రావణ్ కుమార్ కీ నంది పురస్కారం అందచేస్తున్నట్టు భువన సుస్వర మ్యూజిక్ అకాడమీ సంస్థ నిర్వాహకురాలు కుమారి భువన అన్నారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కళరంగంలో చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి, తన కళాను గుర్తించి నంది పురస్కారం అందచేసిన భువన మ్యూజిక్ అకాడమీ వారికీ కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో అకాడమీ కార్యదర్శి సింగర్ చోటు ఉపాధ్యక్షులు తురుపతయ్య, రాంనర్సింహులు, వాణి శ్రీ, కోశాధికారి జ్యోతి గౌరవ సలహాదారులు సీతలా రాఘవేందర్, ఉపేందరం మహేశ్వరం,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు వేడుకలు



పాలేరు ఆర్సీ, 04 అక్టోబర్ (తరంగాలు).
కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ దుర్గా మాత ఉత్సావ గౌడ్ కమిటీ ఆధ్వర్యంలో మూడవ వార్షికోత్సవంలో శరన్నవరాత్రులు ఉత్సవాలను భక్తులు అత్యంత రంగ రంగ వైభవంగా మూడవ వార్షికోత్సవాలు జరుపుకున్నారు .నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. భారీ ఎత్తున భక్తులు ఘనంగా పూజలు చేశారు.. భారీ ఎత్తున అనంతరం ప్రత్యేకంగా పూజలు చేశారు. డాన్సులు, అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పూజార్లు ప్రదీప్, శరత్, మంద నాగులు, మంద నాగేశ్వరరావు ,అర్వపల్లి నాగేంద్ర ప్రసాద్, నాగమణి , మంద రాంబాబు, మంద చంద్రశేఖర్ ,మంద ప్రసాదు, అర్వపల్లి సాయి, ఉదయ్, మంద నరేష్, మల్లేష్ ఉపేందర్, మంద పెద్ద వెంకన్న, మంద చిన్న వెంకన్న, తాళ్ల పెల్లి ఉపేందర్, భాను గౌడ్ ,మంద మధు , మోహన్ రావు, జానకి రామ్, అర్వపల్లి ఉపేందర్ , వేదాన్సు పూజ, శ్రీ జయ శ్రీ, అర్వపల్లి శీను, ఉపేందర్ గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చందబోయిన గాంధీ కుటుంబాన్ని ఆదుకోవాలి



పాలేరు ఆర్సీ,04అక్టోబర్ (తరంగాలు).
పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో మిషన్ భగీరథ లో అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న చందనబోయిన గాంధీ, సంబంధిత యాజమాన్యం సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వలన కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి ఆత్మహత్య చేసుకోవడం జరిగినది చందనబోయిన గాంధీ కుటుంబానికి ప్రభుత్వం సంబధిత యాజమాన్యం ద్వారా ఐదు లక్షల రూపాయల పరిహారం ఇప్పించడం తో పాటు ప్రభుత్వం కూడా ఐదు లక్షల రూపాయల పరిహారము ను ఆ కుటుంబానికి అందివ్వాలని, అదేవిధంగా కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వవలసిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుచున్నాము. ఇంటికి పెద్దదిక్కు కోల్పోయి రోడ్డున పడిన కుటుంబాన్ని ప్రభుత్వము త్వరగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము . ఇట్టి విషయంపై అవసరమైతే కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ ని కలిసి పరిహారం మరియు కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగము త్వరగా ఇప్పించవలసింది గా కోరుతున్నారు .అని తెలియచేస్తున్నాము.కుటుంబాన్ని పరామర్శించ వాటిలో పార్టీ జిల్లా సీనియర్ నాయకులు హటియా నాయక్, బెల్లం మురళీ, దాసరి వెంకటేశ్వర్లు ,కొత్త శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, పొన్నం ఉపేందర్ నాయుడు,కోరట్ల వీరన్న, మహేంద్ర నాయక్, మంద చంద్రశేఖర్ గౌడ్ , బద్దం వెంకట్ రెడ్డి, మట్టే రాములు, దామళ్లా ప్రభాకర్,శంకర్ నాయక్, కోడి వెంకన్న, కోడి భద్రయ్య, బానోత్ కృష్ణా, శ్రీ క్రిష్ణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ పై దాడి నలుగురి అరెస్ట్

తొర్రూర్ అక్టోబర్ 4 తరంగాలు
దసరా పండుగ రోజున తొర్రూరులో ఊహించని ఘటన చోటుచేసుకుంది. వెంకటాపురం గ్రామానికి చెందిన నలమాస ప్రశాంత్ అనే యువకుడు బైక్‌పై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తూ కిందపడిపోవడంతో చికిత్స కోసం తొర్రూరులోని నిర్మల హాస్పటల్‌కి వెళ్లాడు.అయితే చికిత్స విషయంలో ఆస్పత్రి సిబ్బందితో వాగ్వాదం తలెత్తింది. ఈ సమయంలో ప్రశాంత్ తన మిత్రులు నలమాస గణేష్, మొగుళ్ల సంపత్, వంగ గణేష్‌లను పిలిపించుకొని హాస్పటల్‌పై దాడి చేయించాడు.




అక్కడే పనిచేస్తున్న డాక్టర్ చందు సహా సిబ్బందిపై దాడి చేసి గాయపరిచారు. అంతేకాకుండా




హాస్పటల్‌లోని మెడికల్ ఎక్విప్మెంట్, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు.ఈ ఘటనపై హాస్పటల్ సిబ్బంది ముత్తినేని నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కి పంపించారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తొర్రూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.ఉపేందర్ హెచ్చరించారు.







# తిరుమలాయపాలెం మండలం జడ్పిటిసి గా కాంగ్రెస్ పార్టీ లో ఉన్నవారికి కేటాయించాలి....

### పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్

పాలేరు ఆర్సీ , 04 అక్టోబర్ (తరంగాలు )
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులుగా విద్యార్థుల సమస్యలపై గత పది సంవత్సరాలలో అలుపెరుగని పోరాటం చేసి గత టిఆర్ఎస్ ప్రభుత్వం పై అనేక ధర్నాలు చేసి విద్యార్థులకు అండగా ఉన్న అలాగే కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని నా వంతుగా మండలంలో ఉన్న ప్రతి కార్యకర్తను కలుపుకొని ,ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశాను .కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాన్ని గ్రామ గ్రామానికి వెళ్లి ప్రతి గ్రామంలో సభ్యత్వాలు చేశాను. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైన గత ప్రభుత్వం అక్రమ కేసులు పెడితే వారికి అండగా ఉన్నాను. ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలి, వచ్చేది ఇందిరమ్మ ప్రభుత్వం అని ఎవరు భయపడాల్సిన అవసరం లేదు కార్యకర్తలకు మనో ధైర్యాన్ని నింపాను. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలతో నాయకులతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి..రాహుల్ గాంధీ సందేశాన్ని గ్రామ గ్రామాన వివరించాను .అప్పటి టిపిసిసి ప్రెసిడెంట్ అయిన రేవంత్ రెడ్డి మరియు సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క, సందేశాలను గ్రామ గ్రామాన తీసుకెళ్ళాను. మరియు సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో నా వంతుగా పాల్గొన్నాను. నేను కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ వాదిగా నా వంతు కృషి చేశాను . తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా నన్ను నియమించాలని సిఎల్పి లీడర్ మల్లు భట్టి విక్రమార్క కి మరియు అప్పటి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి మరియు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కి వినతి పత్రాన్ని అందజేశాను . మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కూడా నాకు అండగా నిలబడ్డారు... రాహుల్ గాంధీ సందేశాన్ని గ్రామ గ్రామాన హత్ సే హత్ జోడో ద్వార ప్రజల్లో తీసుకెళ్ళాను. పార్టీ నిర్మాణం కోసం పార్టీ లైన్లో పనిచేస్తున్న నాకు అధిష్టానం గుర్తించి ఈసారి తిరుమలయపాలెం మండలం జడ్పిటిసిగా మా అమ్మగారు అయినా గుగులోత్ సుగుణ ని నియమించాలి అని అధిష్టానాన్ని కోరుతున్నాను. లేదా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గుర్తించి వారిలో ఒకరికి జెడ్పిటిసి గా



అవకాశం ఇవ్వాలి. అని అధిష్టానాన్ని కోరుతున్నాను.. ఇలా చేయడం ద్వారా పార్టీ పైన జండా మోసిన కార్యకర్తలకు మరింత ఉత్సాహం పెరిగి పార్టీ కోసం పార్టీ పునర్నిర్మానం కోసం పనిచేస్తారు. అని కోరుకుంటున్నాను.

# ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం పై దృష్టి సారించాలి

### నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ఆర్సి, అక్టోబర్ 4,తరంగాలు:
ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ఈ నెల 4 నుండి 12 వరకు మానసిక ఆరోగ్యం- శ్రేయస్సు పై లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ వారు నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు .ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరు ఎదో రకంగా మానసికంగా బాధపడుతున్నారని, మరికొందరు మానసిక వత్తిడికి లోనవుతున్నార న్నారు. అయినప్పటికీ మనం ఈ సమస్యను పక్కన పెడుతున్నామని, మానసిక వత్తిడి తగ్గాలంటే జీవన విధానం మార్చుకోవాలని ,స్మార్ట్ ఫోన్ ను సాధ్యమైనంతగా తగ్గించాలని, ప్రత్యేకించి పాఠశాల, కళాశాల విద్యార్థులు స్మార్ట్ ఫోన్ ను పక్కన పెట్టాలన్నారు. పెద్దలు సైతం రాత్రి సమయాలలో వత్తిడి లేకుండా ఉన్నప్పుడే మంచి నిద్రతో పాటు, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మానసిక ఆరోగ్యం పై లయన్స్ క్లబ్ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మనిషి శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నంత మాత్రాన సరిపోదని ,మానసిక ఆరోగ్యంగా ఉండడం కూడా చాలా ముఖ్యమని, దీనికై ఉదయపు నడక, ప్రశాంతత, ఒత్తిడికి లోను కాకుండా ఉండడమే ముఖ్యమని అన్నారు. ఇటీవల కాలంలో చిన్న వయసు వారు సైతం గుండెజబ్బులతో చనిపోతున్న విషయాన్ని మనం గమనిస్తున్నామని, మనిషి అనేక రకాల ఒత్తిళ్లకు గురి కావడం జరుగుతున్నదని, ఈ వత్తిడికి అన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానసికంగా దృఢంగా ఉండేలా చూసుకోవాలని , మెదడుకు ఆ విధంగా శిక్షణ ఇవ్వాలని,ఇందుకు గాను తప్పనిసరిగా ఒత్తిడి కల్పించని అంశాలను చదవాలని చెప్పారు.పోటీ



పరీక్షలు,ఇతర అంశాలలో పేద పిల్లలకు సహాయం చేసేందుకు నల్గొండలో ఒక టౌన్ హాల్ నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఈ విషయంలో లయన్స్ క్లబ్ సహకరించాలని కోరారు. లయన్స్ క్లబ్ లాగా అందరూ ముందుకు వచ్చి సామాజిక సేవా పద్ధతిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463






# అహ్మదాబాద్ బాద్ షా భారత్


- తొలి టెస్టులో భారత్ ఘన విజయం
- ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో విజయం
- మూడు రోజుల్లోనే వెస్టిండీస్ చిత్తు

అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. ఏకంగా 140 పరుగుల తేడాతో గెలుపొందింది. బౌలర్లు సత్తా చాటడంతో రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 146 పరుగులకే ఆలౌటైంది. అలిక్ 38, జస్టిన్ 25 పరుగులు చేశారు. భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్‌దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 162 పరుగులకు ఆలౌట్ కాగా భారత్ 448/5 పరుగులకు డిక్లేర్డ్ చేసింది.టీమిండియాకు వ్యతిరేకంగా వెస్టిండీస్ బ్యాటింగ్ రెండు ఇన్నింగ్స్‌లలో పూర్తిగా విఫలమైంది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు కేవలం 162 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి సమాధానంగా టీమిండియా 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి, తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. 286 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన వెస్టిండీస్ జట్టు నుండి మంచి ప్రదర్శన ఆశించినప్పటికీ జట్టు మొత్తం పేకమేడలా కూలిపోయింది. మూడవ రోజు రెండో సెషన్‌లోనే వెస్టిండీస్ కేవలం 146 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ తరపున ఎలిక్ అథానాజ్ అత్యధికంగా 38 పరుగులు చేశాడు. జస్టిన్ గ్రేవ్స్ 25 పరుగులు, జైడెన్ సీల్స్ 22 పరుగులు చేశారు. మిగిలిన ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. భారత బౌలర్లు ఈ టెస్ట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్‌లను స్వేచ్ఛగా ఆడకుండా అడ్డుకున్నారు.

# రోహిత్, విరాట్ వన్డే ప్రపంచ కప్ ఆడతారా?




ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత్ వన్డే, టీ20 జట్లను ప్రకటించింది. బ్యాటింగ్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు. రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత గిల్‌కు సుదీర్ఘ ఫార్మాట్ కెప్టెన్సీని అప్పగించారు. ఇప్పుడు రోహిత్ శర్మ వన్డే జట్టులో ఉన్నప్పటికీ శుభ్‌మన్ గిల్‌కు జట్టు కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. దాంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడటంపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.ఆస్ట్రేలియాతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు ఇండియా జట్టును ప్రకటించిన తర్వాత చీఫ్ సెలెక్టర్, భారత మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్‌ను ఓ ప్రశ్న ఎదురైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడతారా అని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అగార్కర్ ను అడిగారు. ఈ ప్రశ్నకు సమాధానంగా అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సైతం ప్రస్తుతం దీని గురించి ఏమీ రివీల్ చేయకూడదు అనుకుంటున్నారు' అని తెలివిగా సమాధానం చెప్పారు. కొన్ని రోజుల కిందట బీసీసీఐ మాత్రం రోహిత్, కోహ్లీ లాంటి ఆటగాళ్లు వన్డే ప్రపంచ కప్‌లో కీలకం అవుతారని చెప్పింది. అంటే వారు ఆడే అవకాశం ఉందని పరోక్షంగా చెప్పింది. కానీ తాజాగా అగార్కర్ మాటలు చూస్తే.. వచ్చే వన్డే ప్రపంచ కప్ నాటికి రోకో ద్వయం ఫిట్ గా ఉండటం ముఖ్యం, ఫాంలోనూ ఉండాలి. ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ సైతం వారి కెరీర్ ను డిసైడ్ చేస్తుందని కొన్ని రోజుల కిందట బీసీసీఐ నుంచి సమాచారం వచ్చింది.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్ 2024లో భారత్‌ను విజేతగా నిలిపిన తర్వాత పొట్ట ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. అదే సమయంలో ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చాడు.



# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు జట్టు ఎంపిక

- తిరిగి జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ
- కెప్టెన్ గా శుభ్‌మన్ గిల్ కు అవకాశం

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మరోసారి కలిసి చూసే అవకాశం ఉంది. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత వీరిద్దరూ క్రికెట్ మ్యాచ్‌ల్లో అసలు కనిపించలేదు. రిటైర్మెంట్ కారణంగా వీరిద్దరూ ఇతర టీ20, టెస్టు ఫార్మాట్లలో కనిపించడం లేదు. ఈ క్రమంలో వాళ్ల ఫ్యాన్స్ కు హుషారెత్తించే వార్త వచ్చింది. త క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెలెక్షన్ కమిటీ స్పష్టం చేసింది. ఆసీస్‌తో జరగనున్న వన్డే సిరీస్, టీ20 మ్యాచ్‌ల కోసం సెలెక్షన్స్ కమిటీ జట్లను ప్రకటించింది. ఈ క్రమంలో బీసీసీఐ కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇప్పటి వరకు కెప్టెన్ గా రోహిత్ శర్మను తప్పించి అతని స్థానంలో టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను మైదానంలో చూడటానికి భారత అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఐపీఎల్ మధ్యలో టెస్టు, టీ20 ఫార్మాట్ల నుండి ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించారు. కానీ ఇప్పుడు ఆ నిరీక్షణ ముగిసిన తర్వాత.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అభిమానులకు మరో దెబ్బ తగిలింది. ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టును ప్రకటించేటప్పుడు బీసీసీఐ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలతో అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బీసీసీఐ ప్రకటించిన జట్టులో ఎవరెవరికి చోటు కల్పించారో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు

వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

# బ్యాటింగ్ వైఫల్యమే మా ఓటమికి కారణం



## వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఘోర పరాజయానికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ అన్నాడు. తాము 50 పరుగుల భాగస్వామ్యాలను కూడా నెలకొల్పలేకపోయామని, తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేయకపోవడం తమ ఓటమిని శాసించిందని చెప్పాడు. అహ్మదాబాద్ వేదికగా శనివారం ముగిసిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రోస్టన్ చేజ్.. తమ జట్టు ప్రదర్శన తీవ్ర నిరాశకు గురి చేసిందన్నాడు.'టాస్ గెలిచి 160 పరుగులకు ఆలౌట్ అయిన తర్వాత కోలుకోవడం చాలా కష్టం. ఇది మేం ఆశించిన ప్రదర్శన కాదు. ముఖ్యంగా భారత్‌లో మేం ఇంకాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేయాలి. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేయడంపై ఫోకస్ పెట్టాలి. ముఖ్యంగా బంతి టర్న్ అవుతున్నప్పుడు, పిచ్ పాడవుతూ.. ఆట నాలుగో, ఐదోరోజు వరకు వెళ్తున్న పరిస్థితుల్లో మేం విఫలమవ్వడం మా విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ విషయంపై ఫోకస్ పెట్టాలి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకునే నిర్ణయం ఏ మాత్రం తప్పుకాదు. వికెట్‌పై కాస్త తేమ ఉన్నప్పటికీ.. ముందు బ్యాటింగ్ చేయాలని అంతా అనుకున్నారు. కానీ ఇది టెస్ట్ వికెట్, తొలి రోజు ఆటలో తేమ ఉండటం సహజం. కానీ బ్యాటర్లు తమ సత్తాను చాటాలి.రెండో కొత్త బంతిని ఎంచుకున్న సమయం కూడా తప్పు కాదు. రెండో కొత్త బంతితోనూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టలేకపోయామని భావిస్తున్నా. బ్యాటర్ల టెక్నిక్‌ను ఇంకాస్త ఎక్కువగా పరీక్షించాల్సింది. వారిని ముందుకు నడిపించేలా ప్రయత్నించాలి. బహుషా స్టంప్స్‌కు మరింత దగ్గరగా బౌలింగ్ చేయాలి. మా ప్రధాన సమస్య బ్యాటింగ్‌లోనే ఉంది. మేం కనీసం 50 పరుగుల భాగస్వామ్యాలను కూడా నమోదు చేయలేకపోయాం.

తరంగాలు
Tharangalu Daily News Paper
ఆదివారం 05-10-2025

సంపాదకీయం

# కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా ?

దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి.

కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్ల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం.

పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది. జనాలు కూడా వేలం వెర్రిలాగా ర్యాలీలకు, సభలకు వెళ్లకుండా ఉండడం కూడా మంచిది.

# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

## ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి- చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం



న్యూఢిల్లీ,అక్టోబర్4

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్- చైనాల మధ్య విమాన రాకపోకల పున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్- చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా- గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభి ంచనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తు ంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రతివారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్- ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ -ఢిల్లీకి ఐదుసార్లు ప్రయాణీకుల రాకపోకల్ని కొనసాగిస్తున్నాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ-గ్వాంగ్‌జౌకు రోజుకు రెండుసార్లు సర్వీసుల్ని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ- షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది.

రువాండాకు చెందిన రువాండ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్జౌ- ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. భారతీయ విమానయాన సంస్థల్లో ఒకటైన ఎయిర్ ఇండియా న్యూఢిల్లీ నుండి వారానికి ఐదుసార్లు షాంఘైకి విమానాలను నడుపుతుంది. ఇండిగో కూడా చెంగ్డు- ఢిల్లీ, గ్వాంగ్జౌ- కోల్‌కతాల మధ్య రోజువారీ విమానలను నడిపింది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం ఐదు చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదిం చాయి. ఊగా, విమానాల రాకపోకలు పున:ప్రారంభిం చడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత్- చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి రెండు దేశాలు సాంకేతికస్థాయి చర్చలు జరుపుతున్నాయని, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉందని భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇండిగోతోపాటు, ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి షాంఘైకి విమాన సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా అదే ఆలోచనలో ఉంది. చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణీకుల కోసం చైనా కూడా షాంఘై -ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణీకుల విభాగంలో ఎయిర్ చైనా, షాన్డాంగ్‌లు దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకున్నాయి.

# దగ్గు సిరప్‌ల దారుణం

- కేసన్స్ ఔషధాలపై నిషేధం
- దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం

జైపూర్,అక్టోబర్4 కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫర్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమస్యపై విచారణకు ఆయన నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి గజేంద్ర సింగ్ కూడా విచారణకు ఆదేశించారు. ఈ కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసే 19 మందుల సరఫరాను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వైద్య-ఆరోగ్య శాఖ నిలిపివేసిందని అధికారులు తెలిపారు. దీంతోపాటు డెక్స్ట్రోమెథోర్ఫాన్ కలిగిన అన్ని ఇతర దగ్గు సిరప్‌ల పంపిణీని కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిలిపివేశారు. అక్రమ పద్ధతిలో ఔషధ ప్రమాణాలను నిర్ణయించే పక్రియను ప్రభావితం చేశారనే ఆరోపణలపై ఆ కంపెనీ డ్రగ్ కంట్రోలర్ రాజారామ్ శర్మను వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకు డెక్స్ట్రోమెథోర్ఫాన్ సిరప్ ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం 2021లో అడ్వైజరీ జారీ చేసిందని తాజాగా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ




గాయత్రి రాథోడ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. కేసన్స్ ఫార్మా కంపెనీ నాణ్యతా ప్రమాణాలను పాటించదని రాజస్థాన్ మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఎంఎస్‌సిఎల్) గతంలోనే నిర్ధారించింది. 2012లో పదివేలకు పైగా కేసన్స్ ఫార్మా ఔషధాల నమూనాలను పరీక్షిస్తే..

వాటిలో 42 మందుల తయారీలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేని ఆర్ఎంసిఎస్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పుఖ్రాజ్ సేన్ తెలిపారు.

# భాగ్‌సవారితో ముగిసిని బ్రహ్మోత్సవ వేడుక

## ఏటా మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీ

తిరుమల,అక్టోబర్4

శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్త వృక్షాని కి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.




అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.




# నవరాత్రి అమ్మకాల జాతర



న్యూఢిల్లీ: గురువారంతో ముగిసిన దసరా నవరాత్రులు విభిన్న రంగాల కు చెందిన కంపెనీలకు హర్షాతిరేకాన్ని పంచాయి. నిత్యావసర వస్తువులతో పాటు ఆటోమొబైల్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, వినియోగ వస్తువుల కంపెనీలు రికార్డు అమ్మకాలు నమోదు చేశాయి. గత నెల 22 నుంచి అమలులోకి వచ్చి న జీఎసటీ రేట్ల తగ్గింపు పండుగ కొనుగోళ్లకు కొత్త ఉత్తేజం అందించిందని కంపెనీలు చెబుతున్నాయి. దీనికి తోడు బడ్జెట్లో ప్రకటించిన ఆదాయపు పన్ను మార్పులు కూడా వినియోగవృద్ధికి దోహదపడ్డాయి. జీఎసటీ రేట్లు అమలులోకి వచ్చిన తొలి రోజు నుంచే ప్రజలు తమకు కావలసిన వస్తువులు, గృహోపకరణాలు, కార్ల కొనుగోలుకు పరుగు లు తీసినట్టు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఈ ఏడాదిలో విలువ, పరిమాణంపరంగా రెండంకెల వృద్ధికి ఈ అమ్మకాలు దోహదపడతాయని పలు కంపెనీలు భావిస్తున్నాయి. కేరళలో ఓనం నుంచి ప్రారంభమై దీపావళితో ముగిసే 45 రోజుల పండుగల సీజన్‌లో మిగిలిన రోజుల్లో కూడా ఇదే ఉత్సాహం కొనసాగవచ్చునని ఆశ పడుతున్నాయి. మారుతి అమ్మకాలు పదేళ్ల గరిష్ఠం కార్ల దిగ్గజం మారుతి పదేళ్ల కాలంలో గరిష్ఠ అమ్మకాలు నమోదు చేసింది. నవరాత్రి తొలి ఎనిమిది రోజుల కాలంలో 1.65 లక్షల కార్లను విక్రయించింది. గత ఏడాది నవరాత్రి పర్వదినాల్లో కంపెనీ 85 వేల కార్లు మాత్రమే విక్రయించింది. ఈ సీజన్‌లో 2 లక్షల అమ్మకాల మైలురాయి చేరగలమన్న ఆశతో ఉంది. దీనికి తోడు ప్రస్తుతం కంపెనీ చేతిలో రెండున్నర లక్షల బుకింగ్‌లున్నాయి. కాగా సెప్టెంబర్ నెలలో తమ ఉత్పత్తి 26% పెరిగి 2,01,915 యూనిట్లకు చేరినట్టు మారుతి తెలిపింది. గత ఏడాది ఇదే నెలలో సంస్థ 1,59,743 యూనిట్లు ఉత్పత్తి చేసింది. కాంపాక్ట్ కార్లు, యుటిలిటీ వెహికల్స్, ఎంట్రీ లెవెల్ మోడళ్లకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఈ వృద్ధి సాధ్యమైందని కంపెనీ తెలిపింది. టాటా మోటార్స్, మహీంద్రా, హ్యుండయ్ కంపెనీలు కూడా భారీ అమ్మకాలు నమోదు చేసినట్టు ప్రకటించాయి.




## మన ఆర్థికం పటిష్ఠం

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా పలు ఆటుపోట్లున్నప్పటి కీ మన ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి ఢోకా లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు స్థిరీకరణ శక్తిలా మారిందన్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన చర్యలతో మన ఆర్థిక వ్యవస్థ ఎలాంటి సవాళ్లనైనా తట్టుకునే స్థితికి చేరిందన్నారు. ఢిల్లీలో జరుగుతున్న 'కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్, 2025' సదస్సులో సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశీయ వినియోగం, పెట్టుబడులే మన ఆర్థిక వ్యవస్థకు శ్రీరామరక్షగా మారాయన్నారు. పలు సానుకూల అంశాలున్నా ఎలాంటి అలసత్వానికి తావు లేదని హెచ్చరించారు. ఆర్థిక ఆంక్షలు, సుంకా లు, పెరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తతలు అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలను మార్చివేస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆమె గతంలో ఎన్నడూ లేని అనిశ్చితి, ఆటుపోట్ల యుగమని ఆమె అభివర్ణించారు.



## వామ్మో.. మళ్లీ పసిడి, వెండి ధరల్లో పెరుగుదల

– నేటి రేట్స్ ఇవీ

బంగారు నగలు కొనుగోలు చేయాలనుకునే వారికో అలర్ట్. నిన్నటితో పోలిస్తే నేటి పసిడి ధరల్లో పెరుగుదల చోటు చేసుకుంది. ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.870 మేర పెరిగి రూ.1,19,400 వద్ద కదలాడుతోంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,09,450కు పెరిగింది. 18 క్యారెట్ పది గ్రాముల బంగారం ధర రూ. 8,955గా ఉంది. ఇక కిలో వెండి భారీగా పెరిగి రూ.1,55,000 వద్ద కొనసాగుతోంది. 10 గ్రాముల ప్లాటినం ధర కూడా రూ.45,760కు పెరిగింది 2025). నేటి ట్రేడింగ్ సెషన్ ముగిశాక ధరల పెరుగుదలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.వివిధ నగరాల్లో పసిడి ధరలు (24కే, 22కే, 18కే) ఇవీచెన్నై: ?1,19,460బీ ?1,09,500బీ90,550
ముంబై: ?1,19,400బీ ?1,09,450బీ 89,550ఢిల్లీ: ?1,19,550బీ ?1,09,600బీ 89,700కోల్‌కతా: ?1,19,400బీ 1,09,450బీ 89,550బెంగళూరు: 1,19,400బీ 1,09,450బీ ?89,550
హైదరాబాద్: ?1,19,400బీ ?1,09,450బీ 89,550కేరళ: ?1,19,400బీ 1,09,450బీ ?89,550పుణే: ?1,19,400బీ ?1,09,450బీ ?89,550

## మటన్‌ను తినడం వల్ల అసలు ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

### వారానికి దీన్ని ఎంత మోతాదులో తినాలి..?



మన దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు చెందిన నాన్ వెజ్ ప్రియులు మటన్‌ను ఎంతో ఇష్టంగా తింటుంటారు. మేక మాంసం అంటే చాలా మందికి ఇష్టమే. మన దేశంలో పలు రాష్ట్రాలకు చెందిన వారు ఏ శుభకార్యం జరిగినా సరే మటన్ కచ్చితంగా పెడతారు. అందులో తెలంగాణ అగ్ర స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. అయితే మటన్‌ను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు మటన్‌లో ఉంటాయి. మటన్‌లో మన శరీరానికి అవసరం అయ్యే 9 రకాల ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీర నిర్మాణానికి, కండరాల మరమ్మత్తులకు ఎంతగానో దోహదం చేస్తాయి. వీటి వల్ల శరీరం తనకు తాను సులభంగా మరమ్మత్తులు చేసుకుంటుంది. అలాగే మనం తినే ఆహారాల్లో ఉండే పోషకాలను సైతం శరీరం సులభంగా శోషించుకుంటుంది. దీంతో పోషకాహార లోపం తగ్గుతుంది.

**అనేక పోషకాలు..**

మటన్‌లో అనేక మినరల్స్ ఉంటాయి. ముఖ్యంగా ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. మటన్‌లో ఉండే జింక్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీని వల్ల గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. మటన్‌లోని సెలీనియం శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తుంది. థైరాయిడ్ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మటన్‌లో అధికంగా ఉండే ఫాస్ఫరస్ ఎముకలు, దంతాలకు బలాన్నిస్తుంది. వాటిని ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మటన్ లో అనేక రకాల బి విటమిన్లు కూడా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి12 అధికంగా ఉంటుంది. విటమిన్ బి12 లోపం ఉన్నవారు తరచూ మటన్‌ను తింటుంటే ఈ లోపం తగ్గుతుంది. విటమిన్ బి12 వల్ల నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మెడ, భుజాల నొప్పులు తగ్గుతాయి. ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందుతాయి. దీంతో రక్తహీనత తగ్గుతుంది.

**కండరాల ఆరోగ్యానికి..**

మటన్‌లో విటమిన్లు బి3, బి2 అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి. మెటబాలిజం మెరుగు పడేలా చేస్తాయి. దీంతో శరీరం శక్తిని సరిగ్గా వినియోగించుకుంటుంది. నీరసం, అలసట తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. మటన్‌లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక వ్యాయామం లేదా శారీరక శ్రమ చేసేవారికి ఎంతో మేలు జరుగుతుంది. వారు కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి కూడా మటన్‌లో ఉండే ప్రోటీన్లు మేలు చేస్తాయి.

## కొబ్బరినీళ్లను ఎప్పుడో ఒకసారి కాదు, రోజూ తాగాల్సిందే.. ఎందుకంటే..?

ఆరోగ్యంగా ఉండడం కోసం చాలా మంది కొబ్బరినీళ్లను సేవిస్తుంటారు. కొబ్బరి నీళ్లను సహజసిద్ధమైన స్పోర్ట్స్ డ్రింక్‌గా కూడా పిలుస్తారు. ఎందుకంటే ఈ నీళ్లలో ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించి యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. అయితే కొబ్బరినీళ్లను చాలా మంది కేవలం అనారోగ్య సమస్యలు ఉన్నప్పుడే తాగుతారు. కానీ వీటిని రోజూ తాగవచ్చని వైద్యులు చెబుతున్నారు. రోజూ ఒక గ్లాస్ కొబ్బరి నీళ్లను తాగితే ఎన్నో లాభాలు కలుగుతాయని అంటున్నారు. కొబ్బరి నీళ్లలో 95 శాతం నీరు ఉంటుంది. కనుక ఈ నీళ్లను సేవిస్తుంటే శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. రోజంతా ఎండలో తిరిగే వారు ఉదయమే ఈ నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

కొబ్బరి నీళ్లలో పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉంటా యి. ఇవి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరం హైడ్రేటెడ్‌గా ఉండేలా చేస్తాయి. వేడి వాతావరణంలో శరీరానికి చల్లదనం లభించేలా చేస్తాయి. దీని వల్ల శరీరంలోని వేడి తగ్గిపోతుంది. శరీరం కోల్పోయిన ద్రవాలను తిరిగి పొందవచ్చు. కొబ్బరి నీళ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బీపీ నియంత్రణలో ఉండేలా చేస్తుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ బారిన పడకుండా సురక్షితంగా ఉండవచ్చు. కొబ్బరి నీటిలో ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**కిడ్నీల ఆరోగ్యానికి..**

కొబ్బరినీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండేందుకు కూడా కొబ్బరి నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కొబ్బరి నీళ్లను సేవించడం వల్ల కిడ్నీల్లో క్యాల్షియం ఆగ్జలేట్ ఆధారిత స్టోన్స్ ఏర్పడకుండా చూసుకోవచ్చు. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కొబ్బరినీళ్లలో క్యాలరీలు, కొవ్వు చాలా తక్కువగా ఉంటాయి.



కనుక ఈ నీళ్లను చక్కెర పానీయాలు లేదా సోడాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. దీని వల్ల సహజసిద్ధంగా తీపి తీసుకున్న భావన కలుగుతుంది. పైగా బరువు తగ్గించుకోవడం తేలికవుతుంది.

**ఎంత మోతాదులో తాగాలి..?**

కొబ్బరినీళ్లు సహజసిద్ధమైన డైయురెటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. అందువల్ల శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను బయటకు పంపిస్తాయి. దీని వల్ల కిడ్నీలు, లివర్ శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా కొబ్బరినీళ్లను తాగడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు. అయితే ఈ నీళ్లను రోజూ ఉదయం తాగితే మంచిదని వైద్యులు చెబుతున్నారు. రోజూ ఈ నీళ్లను ఒక గ్లాస్ మోతాదులో తాగవచ్చు

## అధిక బరువును తగ్గించడంలో అరటి పండు లేదా యాపిల్..

ప్రస్తుత తరుణంలో చాలా మంది అధిక బరువు సమస్యతో సతమతం అవుతున్నారు. బరువు తగ్గాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. బరువు వేగంగా పెరుగుతున్నారు కానీ అంతే వేగంగా దాన్ని తగ్గించుకోలేకపోతున్నారు. అయితే బరువు తగ్గాలంటే పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తుంటారు. అందులో భాగంగానే అందుబాటులో ఉన్న పండ్లను తింటుంటారు. అయితే అందరికీ అన్ని సమయాల్లోనూ అందుబాటులో ఉండే పండ్లలో అరటి పండ్లు, యాపిల్స్ పేరుగాంచాయి. ఈ పండ్లను రోజూ తింటే అనేక లాభాలు కలుగుతాయి. పైగా ఇవి బరువు తగ్గించడంలో ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే బరువును తగ్గించడంలో ఈ రెండింటిలో ఏ పండ్లు ఎక్కువ మేలు చేస్తాయి..? అని కూడా చాలా మందికి సందేహం వస్తుంటుంది. ఇక ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**యాపిల్స్ అయితే మేలు..**

అధిక బరువును తగ్గించడంలో యాపిల్స్ ఎంతో ఉపయోగపడతాయని, అరటి పండ్ల కన్నా యాపిల్స్‌ను రోజూ తింటేనే బరువు త్వరగా తగ్గుతారని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే యాపిల్‌ను ఒకటి తింటే చాలు కడుపు నిండిన భావన కలుగుతుంది. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. ఒక మీడియం సైజ్



యాపిల్‌ను తింటే సుమారుగా 95 క్యాలరీల శక్తి లభిస్తుంది. అదే అరటి పండు అయితే 105 క్యాలరీల శక్తి లభిస్తుంది. యాపిల్ పండ్లలో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. కనుక తక్కువ యాపిల్స్‌ను తిన్నా కూడా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper




# స్టార్‌కిడ్స్ ఇబ్బందులు చెబితే నమ్మరు

నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్ అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా 'మేం ఇంత కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేను అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావని జాన్వీ తెలిపారు. శ్రీదేవి (÷ూసతిట,లతి) కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోనూ అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె నటించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.



# పవన్‌తో మరోమారు దిల్‌రాజ్ సినిమా



టాలీవుడ్ లో మరో క్రేజీ కాంబినేషన్ కు రంగం సిద్ధమవుతోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మరోసారి చేతులు కలపబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'వకీల్ సాబ్' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే ఫార్ములాను రిపీట్ చేస్తూ, మరో ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, నిర్మాత దిల్ రాజు ఇటీవలే పవన్ కళ్యాణ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నారు. 'వకీల్ సాబ్' మాదిరిగానే, బలమైన సోషల్ మెసేజ్ తో పాటు, పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్ కు, ఆయన అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండేలా ఈ సినిమాను రూపొందించాలని ఆయన భావిస్తున్నారు. కమర్షియల్ అంశాలు పుష్కలంగా ఉంటూనే, కథలో ఒక సందేశం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం దిల్ రాజు ప్రస్తుతం సరైన కథ, దర్శకుడి కోసం అన్వేషణలో ఉన్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' రిలీజ్ కి రెడీ అవుతోంది. దిల్ రాజు సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ వార్త తెలియగానే పవర్ స్టార్ అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. 'వకీల్ సాబ్' వంటి మరొక పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్ ను తమ అభిమాన నటుడి నుంచి ఆశిస్తున్నారు.

# గోపిచంద్ మలినేనితో బాలయ్య సినిమా

వీరసింహారెడ్డి' విజయం తర్వాత కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు గోపీచంద్ మలినేని మరోసారి కలిసి పని చేయనున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో పట్టాలెక్కనున్న ఈ సినిమాని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 24న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు విజయ దశమి సందర్భంగా ప్రకటించారు. చారిత్రక అంశాలతో ముడిపడిన యాక్షన్ కథతో రూపొందనున్న చిత్రమిది. బాలకృష్ణ ఇందులో మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో.. సరికొత్త లుక్‌తో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర పూర్వ నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్నాయని చిత్ర బృందం తెలిపింది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. ఇక ప్రస్తుతం బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమాని డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు దసరా సందర్భంగా అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు విడుదల తేదీతో కూడిన కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ సినిమాకి బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తుండగా.. రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు.







# ఓటిటిలోకి మిరాయ్

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది.ం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్‌స్టార్ తెలిపింది. కథేంటంటే: సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక (శ్రియ). మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక..

అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి.

# దూకుడు మీదున్న ధనుష్

ఈ ఏడాది సౌత్ హీరోల నుంచి వరుస సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. అదే తరహాలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటుడు ధనుష్ కూడా హిట్ ఫట్ తో సంబంధం లేకుండా తన సినిమాలతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే కుబేర, ఇడ్లీ కొట్టు సినిమాలను ఈ ఏడాదిలోనే రిలీజ్ చేసిన ధనుష్, వీటి తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా మరిన్ని ప్రాజెక్టులను రెడీ చేస్తున్నాడు. బాలీవుడ్‌లో తన మరో సినిమా తేరే ఇష్క్ మైన్స్ ÷నైల్ స్టేజ్‌కి చేరుకుంది. ఈ చిత్రం నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో కూడా తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్కెట్ ఉన్న ధనుష్, ఈ మూవీతో బాలీవుడ్ ఆడియన్స్‌ను మళ్లీ ఆకట్టుకోబోతున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత ఎక్కువ గ్యాప్ లేకుండానే తన 54వ సినిమా కూడా థియేటర్లలోకి రానుంది. దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఇటీవలే పూర్తి అయ్యింది. అందువల్లే ఫిబ్రవరి 2026 లో ఈ సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ ఇప్పటికే నిర్ణయించుకున్నారని సమాచారం. ఇలా వరుస సినిమాలను ఎ÷-లాన్ చేస్తూ, రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్న ధనుష్ తన కెరీర్ పేస్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఒకేసారి తమిళం, హిందీ సినిమాలు చేస్తూ, విభిన్న జానర్స్‌లో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తున్న ధనుష్ రాబోయే నెలల్లో ఫ్యాన్స్‌కి నిజంగానే ఫుల్ మాస్ ట్రీట్ ఇవ్వబోతున్నాడు.

